యుఎఇ-భారత్ భాయిభాయీ

- అధ్యక్షుడితో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు
- 8 ఒప్పందాలపై సంతకాలు
- నేడు అబుదాబిలో ఆలయం ప్రారంభోత్సవం

అబుదాబి: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఎఇ) అధ్యక్షు డు షేక్ మొహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో భార త ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం విస్తృత స్థాయి లో చర్చలు జరిపారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించడంతోపాటు కొత్త రంగాలలో సహకారాన్ని పెం పొందించుకోవడంపై వారు చర్చలు జరిపారు. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంతోసహా అనేక ఒప్పందాలపై వారి సమక్షంలో జరిగాయి. అధ్యక్షుడు జాయేద్ విమానాశ్రయం వద్ద ప్రధాని మోడీకి సాదర స్వాగతం పలికారు. ఇద్దరు నాయకులు పరస్పర ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ప్రధాని మోడీ గౌవర వందనం స్వీకరించారు. అబు దాబి విమానాశ్రయంలో తనకు స్వాగ తం పలికేందుకు ప్రత్యేకంగా వచ్చినందుకు అధ్యక్షుడికి ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. ఇద్దరు నాయకులు ము ఖాముఖీ చర్చలతోపాటు ప్రతినిధి స్థాయి చర్చలలో పా ల్గొన్నారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించిన ఇద్ద రు నాయకులు సహకారానికి సంబంధించి కొత్త రం గాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, ఫిన్‌టెక్, ఇంధనం, మౌలిక సౌకర్యాలు, సంస్కృ తి, ప్రజల మధ్య సంబంధాలతోసహా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించుకోవడాన్ని వారు స్వాగతించారు. వారి మధ్య ప్రాంతీయ, అంతర్జాతీయ అంశబూలు కూడా చర్చకు వచ్చాయని భారత విదేశీ వ్యవహారాల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గడచిన ఏడు నెలలలో తామిద్దరం ఐదుసార్లు కలుసుకున్నామని, నేడు ప్రతి రంగంలో రెం డు దేశాల మధ్య పరస్పర భాగస్వామ్యం ఉందని ప్రధాని మోడీ తెలిపారు. ఇద్దరు నాయకుల సమక్షంలో భారత్, యుఎఇ మధ్య ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఎలెక్ట్రికల్ ఇంటర్‌కనెక్షన్, వాణిజ్య రంగంలో సహకారంపై రెండు దేశాల మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. పశ్చిమాసియా ఆర్థిక కారిడార్‌పై ఇరు దేశాల మధ్య అంతర్ ప్రభుత్వ ముసాయిదా ఒప్పం దం కుదిరింది. మొత్తం ఎనిమిది ఒప్పందాలు రెండు దేశాల మధ్య కుదిరినట్లు విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. సంతకాలు జరిగిన ఒప్పందాలలో డిజిటల్ మౌలిక సౌకర్యాల ప్రాజెక్టులలో సహకారంపై ఎంఓయు, రెండు దేశాల జాతీయ పురావస్తు శాఖల మధ్య సహకార ఒప్పందం, హెరిటేజ్, మ్యూజియం రంగాలలో సహకారం ఒప్పందం, యుపిఐ(ఇండియా), ఎఎఎన్ఐ(యుఎఇ) వంటి ఇన్‌స్టంట్ పేమెంట్ ప్లాట్‌ఫొరాల అనుసంధానంపై ఒప్పందం, రుపే(ఇండియా), జేవన్(యుఎఇ) వంటి దేశీయ డెబిట్, క్రెడిట్ కార్డు అనుసంధానంపై ఒప్పందం కూడా ఉన్నాయి. ఇంధన రంగంలో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై కూడా వారిద్దరూ చర్చించారు. కాగా..అబు దాబిలో మొట్టమొదటిసారి నిర్మించిన హిందూ రాతి ఆలయం బోచసన్వాసి శ్రీ అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ(బిఎపిఎస్) ఆలయాన్ని మోడీ బుధవారం ప్రారంభించనున్నారు.

ప్రతి నెల 300 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా

- 'పిఎం సూర్య ఘర్ : ముఫ్త్ బిజ్లీ యోజన' ప్రారంభించిన ప్రధాని మోడీ
- ప్రాజెక్టుకు రూ. 75 వేల కోట్ల పెట్టుబడి అవసరం

న్యూఢిల్లీ : సౌర విద్యుత్ శక్తికి, సుస్థిర ప్రగతిని ప్రోత్సహించేందుకు 'పిఎంసూర్య ఘర్ : ముఫ్త్ బిజ్లీ యోజన'ను తన ప్రభుత్వం ప్రారంభించిందని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ప్రకటించారు. ప్రతి నెల 300 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయడం ద్వారా ఒక కోటి ఇళ్లలో విద్యుత్ కాంతులు నింపడం ఈ పథకం లక్ష్యమని ప్రధాని వెల్లడించారు. ఈ పథకానికి రూ. 75 వేల కోట్లకు పైగా పెట్టుబడి అవసరం అవుతుందని మోడీ తెలియజేశారు. 'సుస్థిర అభివృద్ధిని కొనసాగించేందుకు, ప్రజల సంక్షేమార్థం 'పిఎం సూర్య ఘర్ : ముఫ్త్ బిజ్లీ (ఉచిత విద్యుత్) యోజన' ప్రారంభిస్తున్నాం. రూ. 75 వేల కోట్లకు పైగా పెట్టుబడితో చేపడుతున్న ఈ పథకం లక్ష్యం ప్రతి నెల 300 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయడం ద్వారా ఒక కోటి ఇళ్లలో విద్యుత్ కాంతులు నింపడం' అని ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో వివరించారు. గణనీయమైన సబ్సిడీల నుంచి భారీ రాయితీతో బ్యాంక్ రుణాల వరకు ప్రజలపై వ్యయ భారం ఏదీ పడకుండా కేంద్ర ప్రభుత్వం చూస్తుందని మోడీ హామీ ఇచ్చారు. ఆ సబ్సిడీలను ప్రజల బ్యాంక్ ఖాతాలకు నేరుగా బదలీ చేస్తారని తెలిపారు. సంబంధితులు అందరినీ ఒక జాతీయ ఆన్‌లైన్ పోర్టల్‌కు సమీకృతం చేయనున్నట్లు మోడీ తెలియజేశారు. అట్టడుగు స్థాయిలో ఈ పథకాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీలకు తమ తమ పరిధులలో ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. 'అదే సమయంలో ఈ పథకం ప్రజలకు అదనపు రాబడికి, తక్కువ విద్యుత్ బిల్లులకు, ఉపాధి కల్పనకు దారి తీస్తుంది' అని మోడీ తెలిపారు. 'సౌర విద్యుత్ శక్తిని, సుస్థిర ప్రగతిని ప్రోత్సహిద్దాం. ఇళ్ల వినియోగదారులు, ముఖ్యంగా యువజనులు అందరూ 'పిఎంసూర్యఘర్.గవ్.ఇన్' వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయడం ద్వారా 'పిఎం సూర్య ఘర్ : ముఫ్త్ బిజ్లీ యోజన'ను పటిష్ఠం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను' అని మోడీ తెలిపారు.

సిఇసి, ఇసిల నియామక చట్టంపై స్టేకు నిరాకరణ

- కేంద్రానికి సుప్రీం కోర్టు బెంచ్ నోటీస్

న్యూఢిల్లీ : భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)కి సభ్యత్వం లేని కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల (ఇసిల) నియామకానికి వీలు కల్పిస్తున్న కొత్త చట్టం అమలుపై స్టే ఇవ్వడానికి సుప్రీం కోర్టు మంగళవారం నిరాకరించింది. ఒక ఎన్‌జిఒ ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ (ఎడిఆర్) దాఖలు చేసిన పి టిషన్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం నోటీస్ జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్‌లతో పాటు ఈ పిటిషన్‌ను ఏప్రిల్‌లో విచారిస్తామని బెంచ్ తెలియజేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లు (నియామకం, ఉద్యోగ నిబంధనలు, పదవీ కాల పరిమితి చట్టం 2023 రాజ్యాంగ బద్ధతను ఈ పిటిషన్ సవాల్ చేసింది. సిఇసి, ఇసిలను నియమించే కమిటీలో సిజెఐ ఉండాలని ఆదేశించిన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పునకు ఈ చట్టం విరుద్ధమని ఎన్‌జిఒ తరపున హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ స్పష్టం చేశారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పదవీ విరమ ణ చేయబోతున్నారని, ఈ చట్టం అమలుపై స్టే ఇవ్వని పక్షంలో తమ పిటిషన్ అసంబద్ధం అవుతుందనిఆయన వాదించారు. 'సారీ, మేము ఈ వ్యవహారంలో మీకు మధ్యంతర స్టే మంజూరు చేయజాలం. రాజ్యాంగ బద్ధత ఎన్నడూ అసంబద్ధం కాదు. మధ్యంతర స్టే మంజూరుకు మా కొలబద్దలు మాకు తెలుసు' అని బెంచ్ మధ్యంతర స్టే కోసం పట్టుబట్టిన ప్రశాంత్ భూషణ్‌తో చెప్పారు. '(ఎ) ప్రధాని = చైర్‌పర్సన్, (బి) ప్రజా ప్రతినిధుల సభలో ప్రతిపక్ష నేత = సభ్యుడు, (సి) ప్రధాని నామినేట్ చేసే కేంద్ర క్యాబినెట్ మంత్రి = సభ్యుడుతో కూడిన సెలక్షన్ కమిటీ సిపార్సుపై ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాలి' అని కొత్త చట్టం నిర్దేశిస్తోంది. భారత రాజ్యాంగంలోని 324 (2) అధికరణం కింద ఖాళీని భర్తీ చేసేందుకు గాను చట్టాన్ని 2023లో చేశారు అని పిటిషన్ పేర్కొన్నది. 'అయితే, ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్‌ల నియామకాన్ని కార్యనిర్వాహక వ్యవస్థ మాత్రమే జరుపుతుందన్న పూర్వపు చట్టం నిబంధనను సదరు సెక్షన్ పునరుద్ధరిస్తోంది. కార్యనిర్వాహక వ్యవస్థ సభ్యులు అంటే ప్రధాని, ఆయన నామినేట్‌చేసే కేంద్ర క్యాబినెట్ మంత్రి సెలక్షన్ కమిటీలో ఆధిపత్యం వహిస్తారు' అని పిటిషన్ వివరించింది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, సికింద్రాబాద్ బ్రాంచ్, హైదరాబాద్ జోన్.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతల ఖాతాలను బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించి SARFAESI ACTలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీలలో నోటీసు జారీ చేయడమైనది. రుణగ్రహీత/హామీదారులు ఆఖరుగా తెలిపిన చిరునామాలలో నోటీసులు బట్వాడా కానందున సంబంధిత సమాచారం కొరకు ఈ బహిరంగ ప్రకటన ప్రచురించడమైనది.

ఈ క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు/హామీదారులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు బకాయి పడిన మొత్తాలను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా రుణబకాయి మొత్తము ఒప్పంద రేటు ప్రకారం భవిష్యవడ్డీతో నేటి వరకు రుణము క్రింద/మరియు ఇతర ఒప్పందములు మరియు డాక్యుమెంట్లను సంబంధిత వ్యక్తుల ద్వారా అమలు చేస్తూ తెలియజేయడమైనది. రుణగ్రహీతల యొక్క సెక్యూరిటీగా సదరు ఒప్పందములు మరియు పత్రముల క్రింద ఈ క్రింద తెలిపిన ఆస్తులు మరియు వాటి పేర్లతో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారి చార్జీకి లోబడి ఉండును.

రుణగ్రహీత పేరు & చిరునామా: శక్తిపీట్ ప్రాసెస్కుర్, ప్రొప్రైటర్ నరోత్తం కుమార్ యోగి, చిరునామా: 4-7-156/112, సాయినగర్, ముష్కామహల్, అత్రాపూర్, రాజేంద్రనగర్, హైదరాబాద్, -500030. **హామీదారు:** శ్రీ నరోత్తం కుమార్ యోగి, చిరునామా: ఫ్లాట్ నం. 8, ఫ్లాట్ నం. 303, జ్యోతి రెసిడెన్సీ, రాజేంద్రనగర్, పుప్పాలగూడ, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్. పిన్-500089.

రావలసిన బ్యాలెన్స్ మొత్తం: రూ. 2,81,32,930.70/-, దానిని సరిచేయగా రూ. 2,81,32,931/- (రూపాయలు రెండు కోట్ల ఎనభై ఒక్క లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల ముప్పై ఒకటి మాత్రమే) ప్లస్ విఫలమైన తేదీ నుండి ప్రస్తుత రేటు ప్రకారం లెక్కించని వడ్డీ మరియు ఇతర వ్యయములు అదనము.

ఎన్‌పిఏ తేది: 29.01.2024 డిమాండ్ నోటీసు తేది: 30.01.2024

తనఖాపెట్టిన ఆస్తి వివరణ: తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, (పూర్వపు రంగారెడ్డి జిల్లా), మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నం. 39 & 43 భాగములలో మొత్తం 300 చ.గ.లు తత్మమానమైన 250.83 చ.గ.ల విస్తీర్ణంగల ఫ్లాట్ నం.లు 53 & 54, (భాగము) లలో 2400 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో గ్రౌండ్‌ఫ్లోర్, 2400 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో ఒకటవ అంతస్తు, 2400 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తు & 1500 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో మూడవ అంతస్తు లతో కలిగి ఇ.నం. 1-143/11/15తో గల గృహము యావదాస్తి. న్యాయబద్ధ తనఖా. **సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నం. 54 (భాగము) పై పొరుగు వారి గృహము, పడమర: 25' రోడ్డు, దక్షిణం: పొరుగువారు, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు.

ఒకవేళ సంబంధిత రుణగ్రహీతలు/హామీదారులు పైన తెలిపిన మొత్తమును బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారికి చెల్లించుటలో విఫలమైనట్లయితే, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద వర్తించు రూల్స్ ప్రకారము పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై చర్య తీసుకొనుటకు ముందుకు సాగి సంబంధిత రుణగ్రహీతలు/హామీదారులు ఖర్చులతో సహా అన్ని రకములైన పర్యవసానములను ఎదుర్కోవలెను.

కావున SARFAESI యాక్ట్ సదుపాయములను వినియోగించుకుంటూ సంబంధిత రుణగ్రహీతలు/ హామీదారులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారి ముందస్తు అనుమతి లేకుండా సదరు ఆస్తిపై ఎటువంటి అమ్మకము లీజు మరియువిధమైన బదిలీ చేయుటకు నిషేధించడమైనది. కావున సదరు సదుపాయములను ఉల్లంఘించినచో SARFAESI యాక్ట్ క్రింద సంబంధిత వ్యక్తి జరిమానా మరియు/లేదా శిక్షార్హులు.

ఇతర వివరములకు బట్వాడా కాకుండా తిరిగివచ్చిన నోటీసులను ఈ క్రింది సంతకముదారు నుండి పొందవచ్చును.

తేది: 13.02.2024, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

క్రెడిట్ రికవరీ శాఖ ప్రాంతీయ కార్యాలయము - సిద్దిపేట

బంగారు ఆభరణముల బహిరంగ వేలం ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా బ్యాంకుకు తనఖా పెట్టిన బంగారు ఆభరణములు గడువు మీరి / బంగారు రుణఖాతాను ఎన్‌పిఏ అయినందున క్రింద తెలిపిన బ్రాంచ్‌లలో 29.02.2024న ము॥ 3.00 గం.లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణములో బహిరంగ వేలంలో అమ్మబడును. వివరములు క్రింది విధముగావున్నవి. వేలము కొరకు సిద్ధంచేసిన ఖాతాల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ సంఖ్య	రుణగ్రహీత పేరు మరియు చిరునామా	బంగారము యొక్క గరిష్ట బరువు (గ్రా.లలో)
1	బైపాస్ రోడ్ సంగారెడ్డి ఇ.నెం 4-7-33 & 34, బైపాస్ రోడ్, ప్రశాంతి నగర్, సంగారెడ్డి-502001 మొబైల్: 9966993084	246416540000633	బెస్తా రేణుక ఇ.నెం 4-7-3/1/బి ప్రశాంత్ నగర్ సంగారెడ్డి తెలంగాణ- 502001 మొబైల్: 9550782377	19.90
2	బైపాస్ రోడ్ సంగారెడ్డి ఇ.నెం 4-7-33 & 34, బైపాస్ రోడ్, ప్రశాంతి నగర్, సంగారెడ్డి-502001 మొబైల్: 9966993084	246416540000255	ముషీరాబాద్ ఓంప్రకాష్ ఇ.నెం 2-1-109 భవానీ నగర్ సంగారెడ్డి తెలంగాణ- 502001 మొబైల్: 9640066800	6.00
3	చేగుంట మెయిన్ రోడ్ ఎస్‌బిఐ ఎదురుగా, చేగుంట-502255 మొబైల్: 7036401405	170416540000458	తోట కుమార్ ఇ.నెం 2 107 ఇందుప్రియాల్ గ్రామం, దౌల్తాబాద్ మండలం మెదక్, తెలంగాణ- 502247 మొబైల్: 9908509744	58.70
4	చేగుంట మెయిన్ రోడ్ ఎస్‌బిఐ ఎదురుగా, చేగుంట-502255 మొబైల్: 7036401405	170416540000442	తోట కుమార్ ఇ.నెం 2 107 ఇందుప్రియాల్ గ్రామం, దౌల్తాబాద్ మండలం మెదక్, తెలంగాణ- 502247 మొబైల్: 9908509744	12.00
5	పిట్లం డి.నెం.1-65/25/బి, బాన్సువాడ రోడ్, పిట్లం జిల్లా -కామారెడ్డి 503310 మొబైల్: 7981998950	044916540000600	చిత్రంపల్లి రామ్ రెడ్డి ఇ.నెం 10 31 హనుమాన్ కాలనీ. పిట్లం, తెలంగాణ-503310. మొబైల్: 9949730799	28.00
6	శంకరంపేట(ఎ) ఎస్ నం. 254, ఎస్‌బిఎచ్ ఎదురుగా శంకరంపేట, మెదక్, తెలంగాణ-502271 మొబైల్: 9830605356	266616530000341	మొల్ల సయ్యద్ మియా ఇ.నెం. 8 -68/34/బి, ఇందిరా కాలనీ శంకరంపేట-ఎ, మెదక్, తెలంగాణ- 502271, మొబైల్: 9912498112	14.90
7	తూప్రాన్ ఇ.నం. 12-108 తూప్రాన్-502334 మొబైల్: 9000026536	560991171704664	బులుసు విజయ్ కుమార్ కేరాఫ్ అభ్యాస స్కూల్, తూప్రాన్ మెదక్ తెలంగాణ- 502334 మొబైల్: 9502084651	31.80
8	తూప్రాన్ ఇ.నం. 12-108 తూప్రాన్ -502334 మొబైల్: 9000026536	560951005090905	మోతుకు సత్యనారాయణ ఇ.నం. 6-201 ఎ శివనగర్ కాలనీ తూప్రాన్ మెదక్, తెలంగాణ- 502334 మొబైల్: 9440720028	50.00
9	దొంతి దొంతి గ్రామం, వయా నర్సాపూర్ - 502334 మొబైల్: 9441057706	079616540001107	బండారు వెంకటేష్ 1-32, గంగైపల్లి, మెదక్ తెలంగాణ- 502334 మొబైల్:8458278219	34.00
10	హౌచ్‌బి కాలనీ సిద్దిపేట 19-23/7 సిద్దిపేట, హౌసింగ్ బోర్డ్ కాలనీ-502103 మొబైల్: 9966642333	255916530000213	ఆరే రాములు ఇ.నెం.16-115 నల్లపోచమ్మ నగర్, సిద్దిపేట, తెలంగాణ- 502103 మొబైల్: 9542559858	31.00
11	కొండపాక ఇ.నెం.1 రుద్రేశ్వరాలయం ఎదురుగా, మెదక్ జిల్లా, కొండపాక గ్రామం- 502372 మొబైల్: 9293137958	234516540001241	నాగిళ్ల హరీష్ ఇ.నం. 1-1 కొండపాక జిల్లా మెదక్ కొండపాక, తెలంగాణ-502372 మొబైల్: 9010701714	31.00
12	కొండపాక ఇ.నెం.1 రుద్రేశ్వరాలయం ఎదురుగా, మెదక్ జిల్లా, కొండపాక గ్రామం- 502372 మొబైల్: 9293137958	234516540001182	నాగిళ్ల హరీష్ ఇ.నం. 1-1 కొండపాక జిల్లా మెదక్ కొండపాక, తెలంగాణ-502372 మొబైల్: 9010701714	3.90

ఆసక్తి కల వ్యక్తులు రూ. 10,000/-, లను డీడీ / నగదు రూపంలో (తిరిగి చెల్లించునది) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్రాంచ్ పేరు) పేరున తీసి వేలములో పాల్గొనవచ్చును. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా వేలం స్వీకరించుట / నిరాకరించుట / వాయిదా / రద్దు చేయుటకు బ్రాంచ్ మేనేజర్‌కు హక్కులు కలవు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున, అధీకృత అదికారి.

ఆనంద లక్ష్మీస్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

ఇ-మెయిల్ ఐడీ: info@www.aanandalakshmi.com; వెబ్‌సైట్: www.aanandalakshmi.com; CIN- L17121TG2013PLC086564
నమోదిత కార్యాలయం: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్: 91-40-27843333

31 డిసెంబర్, 2023 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల నమూనా (రూ. లక్షలలో)

క్ర. సం.	వివరములు	త్రైమాసికపు ముగింపు			తొమ్మిది నెలల ముగింపు		సం॥ ముగింపు
		31-12-2023 ఆడిట్ కానివి	30-09-2023 ఆడిట్ కానివి	31-12-2022 ఆడిట్ కానివి	31-12-2023 ఆడిట్ కానివి	31-12-2022 ఆడిట్ కానివి	31-03-2023 ఆడిట్ అయినవి
1.	ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం)	71.47	-	-	203.67	20.94	20.94
2.	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్నుకు పూర్వము, మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటములకు పూర్వము.)	271.54	155.25	(0.57)	548.97	14.23	63.76
3.	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్నుకు పూర్వం, మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత)	271.54	155.25	(0.57)	639.95	14.23	358.66
4.	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్నుకు తరువాత, మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత)	247.25	134.74	(71.44)	570.66	218.90	501.40
5.	ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలగియుండి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం. (పన్ను తరువాత)	247.25	134.74	(71.44)	570.66	218.90	501.40
6.	ఈక్విటీ షేర్ క్యాపిటల్	349.93	349.93	349.93	349.93	349.93	349.93
7.	రిజర్వులు (క్రితం సం॥ బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రిజర్వు రీవాల్యూయేషన్ మినహాయించి)						
8.	ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానివి)						
	బేసిక్ : (రూ.లలో)	7.07	3.85	(2.04)	16.31	6.26	14.33
	డైల్యూటెడ్ : (రూ.లలో)	7.07	3.85	(2.04)	16.31	6.26	14.33

గమనికలు: పైన తెలిపిన వివరణాత్మక త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఆర్థిక ఫలితాల నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్‌ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ www.bseindia.comలో మరియు www.aanandalakshmi.com లో వద్ద కూడా లభించును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
ప్రదేశం: సికింద్రాబాద్ డి.కె. అగర్వాల్
తేది: 13.02.2024 మేనేజింగ్ డైరెక్టర్

సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయము: సూర్య టవర్స్, 105, 6వ అంతస్తు, సర్దార్‌పటేల్ రోడ్డు, సికింద్రాబాద్-500 003, తెలంగాణ, ఫోన్: 91-40-040-27843333 CIN: L14220TG1978PLC002390 E-mail I.D: info@suryavanshi.com;, Website: www.suryavanshi.com

31 డిసెంబర్, 2023 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల నమూనా (రూ.లక్షలలో)

క్ర. సం.	వివరములు	త్రైమాసికపు ముగింపు			తొమ్మిది నెలల ముగింపు		సం॥ ముగింపు
		31-12-2023 ఆడిట్ కానివి	30-09-2023 ఆడిట్ కానివి	31-12-2022 ఆడిట్ కానివి	31-12-2023 ఆడిట్ కానివి	31-12-2022 ఆడిట్ కానివి	31-03-2023 ఆడిట్ అయినవి
1.	ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం)	24.49	15.95	62.00	51.66	128.30	139.66
2.	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్నుకు మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటములకు పూర్వము.)	(12.56)	(22.92)	8.54	(65.80)	(47.99)	(109.86)
3.	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్నుకు పూర్వం, మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత)	(12.56)	248.72	144.93	(65.80)	189.75	127.88
4.	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్నుకు తరువాత, మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత)	(106.37)	134.19	3.23	(121.70)	246.63	(31.52)
5.	ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలగియుండి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం. (పన్ను తరువాత)	(106.37)	134.19	3.23	(121.70)	246.63	(31.75)
6.	ఈక్విటీ షేర్ క్యాపిటల్	491.08	491.08	491.08	491.08	491.08	491.08
7.	రిజర్వులు (క్రితం సం॥ బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రిజర్వు రీవాల్యూయేషన్ మినహాయించి)						
8.	ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానివి)						
	బేసిక్ : (రూ.లలో)	(2.17)	2.73	0.07	(2.48)	5.02	(0.65)
	డైల్యూటెడ్ : (రూ.లలో)	(2.17)	2.73	0.07	(2.48)	5.02	(0.65)

గమనికలు: పైన తెలిపిన వివరణాత్మక త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాల నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్‌ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ www.bseindia.comలో మరియు www.suryavanshi.com లో వద్ద కూడా లభించును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
ప్రదేశం: సికింద్రాబాద్ ఆర్.కె. అగర్వాల్
తేది: 13.02.2024 మేనేజింగ్ డైరెక్టర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

గాజులరామారం బ్రాంచ్
HAL కాలనీ, గాజులరామారం క్రాస్ రోడ్స్, షాపూర్ నగర్, హైదరాబాద్-55

బంగారు ఆభరణముల బహిరంగ వేలము ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన ఓవర్‌డ్యూ/ఎన్‌పిఏ బంగారు రుణ ఖాతాలకు సంబంధించి బ్యాంక్‌కు తనఖాపెట్టిన బంగారు ఆభరణములు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాజులరామారం బ్రాంచ్ ఆవరణలో తేది: 29.02.2024న మ॥ 3.00 గం॥లకు బహిరంగముగా వేలంలో అమ్మబడును. రుణ వివరాలు దిగువ తెలుపబడినవి:

క్ర.సం.	బంగారు రుణ ఖాతా నం.	రుణగ్రహీతల పేరు	గరిష్ట బరువు
1	126016530001197	చేకూరి ప్రియాంక	43.000 గ్రాములు
2	126016530001903	చేకూరి ప్రియాంక	45.500 గ్రాములు
3	126016530001881	హెచ్ సురేఖ	21.000 గ్రాములు

ఆసక్తి గల వ్య